క్లుప్తంగా

తాగునీటి కోసం తంటా



బీబీపేట: దాహార్తిని తీర్చుకునేందుకు ఓ వానరం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద అష్టకష్టాలు పడుతున్న దృశ్యాన్ని బుధవారం 'సాక్షి' క్లిక్ మనిపించింది. తాగునీటి ట్యాంకుకు ఉన్న నల్లాను చేతితో తిప్పి దాహార్తిని తీర్చుకుంది. వానరాలకు అడవుల్లో ఆహారంతో పాటు, నీళ్లు దొరకక పెద్ద ఎత్తున గుంపులు గుంపులుగా గ్రామాల్లోకి వస్తుండటంతో ఆందోళన చెందుతున్నారు.

కుళాయిల ద్వారా కలుషిత నీరు సరఫరా



బిచ్కుంద: తాగునీటి కోసం కుళాయిల ద్వారా బిచ్కుందలో కలుషిత నీరు సరఫరా చేస్తుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి ఉన్న పైపులైన్ లీకేజీకి మరమ్మతులు చేయడంలో అధికారులు విఫలం అయ్యారు. భగీరథ పథకం ద్వారా సరఫరా చేస్తున్న దుర్వాసన వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంకుల్లో స్వచ్ఛమైన నీటిని నింపుతున్నామని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు చెబుతున్నా పైప్‌లైన్ లీకేజీల విషయంలో పంచాయతీ అధికారులు నోరు మెదపడం లేదు.

చేసిన సేవలు ఎప్పటికీ పదిలం



కామారెడ్డి టౌన్: కామారెడ్డిలోని గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో హిస్టరీ లెక్చరర్‌గా పనిచేస్తూ ఉద్యోగానికి రాజీనామా చేసిన చెల్లా గిరిని బుధవారం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఉన్నత ఉద్యోగం కోసం లెక్చరర్ ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు గిరి తెలిపారు.

సమస్యలుంటే నేరుగా కలవండి



మద్నూర్: మద్నూర్ మండల తహసీల్దార్‌గా క్రాంతికుమార్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయన్ను సన్మానించారు. డోంగ్లీ మండలం నుంచి బదిలీపై వచ్చారు. సమస్యలపై ప్రజలు నేరుగా తనను కలువచ్చని తహసీల్దార్ పేర్కొన్నారు.

బీసీలకు రాజ్యాధికారం రావాలి



దోమకొండ: బీసీలకు రాజ్యాధికారం రావాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శ్రీనివాస్ పేర్కొన్నారు. 15న హైదరాబాద్‌లో నిర్వహించనున్న సమావేశానికి సంబంధించి బుధవారం దోమకొండలో ఆయ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు నీలం నాగరాజు, అబ్రబోయిన రాజేందర్, శివరాం మందిర్ ఆలయ కమిటీ చైర్మన్ రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగయ్య, తదితరులు ఉన్నారు.

అవగాహన కోసం పాఠశాలలో ఎన్నికలు



పెద్దకొడప్‌గల్: సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం పాఠశాల విద్యార్థుల పాలక సంస్థ ఎన్నికలు నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం నళిని మాట్లాడుతూ ఎన్నిల అవగాహన కోసం అసెంబ్లీ ఎన్నికల తరహాలో విద్యార్థుల పాలక ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓట్ల లెక్కింపు గురువారం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ్, ఎస్సై కొనారెడ్డి, సర్పంచ్ తిర్మల్ రెడ్డి పాల్గొన్నారు.

రేవంత్ వ్యాఖ్యలు సిగ్గుచేటు



పిట్లంలో ఎమ్మెల్యే హన్మంత్ సింధే ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

సాక్షి నెట్‌వర్క్: రైతులకు మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా సరిపోతుందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పేర్కొనడం సిగ్గుచేటు అని జుక్కల ఎమ్మెల్యే హన్మంత్ సింధే పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా ఎమ్మెల్యే హన్మంత్ సింధే ఆధ్వర్యంలో పిట్లంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఆయన దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బీమ, రైతు బంధు, ఉచిత విద్యుత్ తదితర పథకాలను రైతుల కోసమే అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ నేతలు జిల్లా వ్యాప్తంగా పీసీసీ అధ్యక్షుడి దిష్టి బొమ్మలను దహనం చేసి ఆందోళన చేపట్టారు.



పెద్దకొడప్‌గల్‌లో సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో..



దోమకొండలో జెడ్పీటీసీ తిర్మల్ గౌడ్, ఎంపీపీ శారద ఆధ్వర్యంలో..



బిచ్కుందలో..



జుక్కల్‌లో..



మద్నూర్‌లో..



రాజంపేటలో..



భిక్కనూరులో ఎంపీపీ గాలిరెడ్డి తదితరులు..



మాచారెడ్డి మండలం గజ్యానాయక్ తండా వద్ద..



ఎల్లారెడ్డిలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆధ్వర్యంలో..



సదాశివనగర్‌లో..



గాంధారిలో..



లింగంపేటలో..



నాగిరెడ్డిపేట మండలం గోపాల్‌పేటలో..



బాన్సువాడలో పోచారం సురేందర్‌రెడ్డి..

వక్రీకరించారు..



పెద్దకొడప్‌గల్‌లో మాజీ ఎమ్మెల్యే గంగారాం ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నేతలు

సాక్షి, నెట్‌వర్క్: రైతులకు సరఫరా చేస్తున్న ఉచిత విద్యుత్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించి ఆయన దిష్టి బొమ్మలను దహనం చేయడం సరి కాదని మాజీ ఎమ్మెల్యే సాదగర్ గంగారాం పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మలను బీఆర్ఎస్ నేతలు దహనం చేసినందుకు ప్రతిగా జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మలను దహనం చేశారు.

రైతులకు ఉచిత విద్యుత్, పెండింగ్ బిల్లులను మాఫీ చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ విద్యుత్ సంస్థలను మోసగిస్తున్నాడని ధ్వజమెత్తారు.



బిచ్కుందలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మద్నూర్‌లో..



పిట్లంలో మాట్లాడుతున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్



లింగంపేటలో మండల అధ్యక్షుడు చంద్రబాబు ఆధ్వర్యంలో..



రామారెడ్డిలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో..



నాగిరెడ్డిపేట మండలం బంజర వద్ద..



ఎల్లారెడ్డిలో వైస్ ఎంపీపీ నర్సింలు ఆధ్వర్యంలో..



సదాశివనగర్‌లో..



భిక్కనూరులో రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి..



మాచారెడ్డి మండలం గజ్యానాయక్ తండా వద్ద..



దోమకొండలో..



బాన్సువాడలో కాసుల బాల్‌రాజ్ ఆధ్వర్యంలో..

హాస్టల్ విద్యార్థులకు బెంచీల పంపిణీ



బీబీపేటలో బెంచీల వద్ద విద్యార్థులు

బీబీపేట: మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు బుధవారం బెంచీలు, నోట్ పుస్తకాలు, దుప్పట్లను ఎంపీటీసీలు పల్లవి, నీరజ పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించడంతో పాటు నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు వారు వెల్లడించారు. హాస్టల్ వార్డెన్ యాదగిరి, ప్రజాప్రతినిధులు దుంప భూమేష్, కొరివి నర్సింలు, తోట నర్సింలు పాల్గొన్నారు.



రాఘవపూర్ తండాలో..

పాఠశాలకు బెంచీల వితరణ

కామారెడ్డి రూరల్: మండలంలోని రాఘవపూర్ తండా ప్రాథమిక పాఠశాలకు సర్పంచ్ కదిరె సాగర్ గౌడ్ తన తండ్రి జ్ఞాపకార్థం ఐదు బెంచీలను వితరణ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సాగర్‌గౌడ్, ఉప సర్పంచ్ తుకారం, వార్డు సభ్యుడు రంజిత్‌గౌడ్, గ్రామ కార్యదర్శి సుమేధ, పెద్ద సిద్దయ్య, నరేష్, స్వామి, హెచ్‌ఎం స్వరూప పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగం అవాస్తవం



లింగంపేట: లింగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నిధుల దుర్వినియోగం అయ్యాయని డైరెక్టర్లు చేసిన ఆరోపణల్లో నిజం లేదని సంఘం చైర్మన్ దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధి కోసం ఖర్చు చేసిన ప్రతి పైసాకు ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. చైర్మన్ దేవేందర్‌రెడ్డి, సీఈవో సందీప్ రూ.73 లక్షలు దుర్వినియోగం చేశారని కొందరు డైరెక్టర్లు కక్షపూరితంగా ఆరోపణలు చేశారన్నారు. సొసైటీ ఆదాయ, వ్యయాలు డీసీవోకు అందజేసినట్లు తెలిపారు.అసత్య ఆరోపణలు మానుకోవాలని సూచించారు. సమావేశంలో సీఈవో సందీప్ పాల్గొన్నారు.

సీఏ చదవాలనుకునే వారికి ఉచిత శిక్షణ



సాయిదీప్‌ను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

భిక్కనూరు: చార్టెడ్ అకౌంట్ (సీఏ) ఉత్తీర్ణత సాధించిన భిక్కనూరు వాసి సాయి దీప్‌ను ఆర్యవైశ్య సంఘం నాయకులు బుధవారం సన్మానించారు. మండలంలోనే సీఏ ఉత్తీర్ణత సాధించిన తొలి వ్యక్తిగా సాయిదీప్ నిలిచాడని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాయిదీప్ మాట్లాడుతూ సీఏ చదవాలనుకునే వారికి ఉచితంగా శిక్షణ ఇస్తానన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు పబ్బ నాగరాజు, ప్రధాన కార్యదర్శి గంగెల్లి మధుసూధన్, కోశాధికారి కోడిప్యాక అంజనేయులు, ప్రతినిధులు బొందుగుల సత్యనారాయణ, కైలాసం శ్రీరాం అంజనేయులు, శ్రీరామ్, జగదీశ్వర్, బాలాజీ చీకోటి నాగభూషణం, చల్ల వెకంటేశం పాల్గొన్నారు.

స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న శివ్వంది సత్యం

కామారెడ్డి రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న స్వీపర్ల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నూతన బీడి కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ్వంది సత్యం డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న స్వీపర్లకు ఆయన మద్దతు ప్రకటించారు. స్వీపర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజలింగం, ఎస్‌కె హస్సన్, ఉప్పు లక్ష్మణ్, గంగాధర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

విశ్వబ్రాహ్మణ సంఘం భవనానికి భూమి పూజ



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి పట్టణంలో విశ్వబ్రాహ్మణ సంఘం భవన నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు విద్యాసాగర్‌తో కలిసి భూమిపూజ చేశారు. పనులను నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి నిజామాబాద్‌కు చెందిన వంగాల సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన సతీమణి రూ. 25వేలు విరాళం అందజేశారు.

ఒడి బియ్యంతో అన్నదానం

భిక్కనూరు: సంతోషిమాత ఆలయం వార్షికోత్సవం సందర్భంగా భక్తులు అమ్మవారికి సమర్పించిన ఒడి బియ్యంతో శ్రీనగరేశ్వరాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు పబ్బ నాగరాజు, ప్రధాన కార్యదర్శి గంగెల్లి మధుసూధన్, కోషాధికారి కొడిప్యాక అంజనేయులు,ప్రతినిధులు శ్రీరామ్,శ్రీనివాస్, గంగెల్లి జగదీశ్వర్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

తాడ్వాయి: మండలంలోని పలు గ్రామాల్లో ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల దుకాణాలను ఏవో శ్రీకాంత్‌తో కలిసి కామారెడ్డి ఏడీఏ అపర్ణ తనిఖీ చేశారు.నాసిరకం విత్తనాలు,ఎరువులను విక్రయిస్తే పీడీ యాక్టు కింద కేసు నమోదు చేస్తామన్నారు.

వాహనాల తనిఖీ

బాన్సువాడ: బీర్కూర్‌లో ఎస్సై బాలరెడ్డి ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు లేని వాహన యజమానులకు జరిమానా విధించారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నాగిరెడ్డిపేటలో భిక్షాటన చేస్తున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు

సాక్షి, నెట్‌వర్క్: పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బుధవారం మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు కొన్నిచోట్ల ర్యాలీలు నిర్వహించగా మరికొన్ని చోట్ల భిక్షాటన చేశారు. కోడిగుడ్ల ధరలు పెరిగినా వాటికనుగుణంగా బిల్లులు చెల్లించలేదని ఆరోపించారు. బిల్లులు వెంటనే మంజూరయ్యేలా చూడాలని రాజంపేట కాంప్లెక్స్ ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. పెద్దకొడప్‌గల్‌లో కార్మికుల మండల అధ్యక్షురాలు గాండ్లు గంగామణి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. నాగిరెడ్డిపేటలో కార్మికులు భిక్షాటన చేశారు.